THE ANDHRA PATRIKA, MADRAS.

పంచమ ముద్రణము
వెల రు. 4-0-0
పోస్టేజి రు. 0-9-0
ఆంధ్ర గ్రంథమాల, మద్రాసు 1.

ఆంధ్రపత్రిక

FOUNDER · DESODHARAKA K. NAGESWARA RAO

317797

తెలుగు వెలుగులు
గ్రంథకర్త.
కీ॥ శే॥ శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రి
వెల రు. 2/- తపాలా ఖర్చులు 0-7-0
ఆంధ్ర గ్రంథమాల, మద్రాసు 1.

Regd No. M 1118 సంపుటం 37. సంచిక నెం. 169 వికృతి సం॥ భాద్రపద శు॥ అష్టమి మంగళవారం 19-9-1950 విడిపత్రిక వెల 1 అణా.

నాసిక్ కాంగ్రెస్ మహాసభ: విషయ నిర్ణయ సంఘ సమావేశం

వందేమాతరం గీతాలాపనతో నిరాడంబరంగా కార్యక్రమం ప్రారంభం

ఈసారి ఐక్యరాజ్య సమితి సమావేశ చర్చల్లో ఆసియా కే ప్రధాన స్థానం

ప్రాచ్యఖండవాసుల విశ్వాస సాధనకు రష్యా, పశ్చిమరాజ్యాల మధ్య పోటీ

లేక్‌సక్సెస్, సెప్టెంబరు 18: దూరప్రాచ్యంలో ఒకమూల ప్రజ్వలించిన యుద్ధజ్వాలలు, అంతటా ఆవరిస్తాయా? అన్న మనోవ్యాకులత భయము, ప్రపంచాన్ని ఆవహించిన యీ సమయంలో, ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశం రేపు ప్రారంభమౌతున్నది. ఇది సమితి ఐదవ వార్షిక సమావేశం. ఈసారి సమితి సర్వసభ్య సమావేశానికి గొప్ప యితివృత్తం ఆసియా. ఆసియా, దూరప్రాచ్య ప్రజల విశ్వాసం చూరగొనుటకు వారిని తమవైపు తిప్పుకొనుటకు సభ్యత్వ జరిగిలమధ్య, త్రివపోటీ/సంఘర్షణ పొడసూపేటట్లున్నది

సమితి చర్చల ధోరణిలో ఆసియా శేషప్రాధాన్యం వహిస్తుందనుటకు పంది 1950 ఇం కొరియాయుద్ధం ఏ విధంగా పరిణ ఉత్తర కి? అని రాజకీయ అభిజ్ఞులు గాని, సప్లయిచేస్తు ప్రవీణులు గాని చింతిపడటం రలో మొళ్ళి, కొరియా యుద్ధంలో సమితి తెలియుచేశాచర్య, ఆసియా ప్రజలను రష్యా తుంగా కొరోవడానికి దోహదమౌతుందా? సాక్ష్యం తేకపై పిరిని ఆందోళన పరుస్తు కొరియన్లకు ఈ ప్రజల విశ్వాసాన్ని చూర కలి చెప్పవలోపశ్చిమరాజ్యాలలోటో పోరా

మెకార్థరాజ్యసమితి సమావేశానికి కీలక ఉన్నవి వార్తా పత్రికలు వ్రాశాయి.

1948 మాసేశంలో పాల్గొనాడే రష్యన్ యూనియన్‌లో, దాదాపు చాలామంది ఉత్తర వ్యవహారాలు తుణ్ణంగా తెలిసిన గ్రులను ప్రతినిధివర్గ నాయకుడు జాకాబ్ అబద్ధం. -ఆసియా వ్యవహార నిపుణులలో పట్టుబడిన సోవియట్ మధ్యఆసియా రిప 1949 ఉపధాన మంత్రుల ప్రతినిధివర్గంలో తుద్రుడు పశ్చిమరాజ్యాల ప్రతినిధివర్గా వెళ్ళగూడా ఆసియా వ్యవహార నిపుణులు యెవరున్నారో లేనంత ఎక్కువగా ఉన్నారు వీరు తమ తమ ప్రతినిధివర్గాలకు ఆసియా విషయాలపై సలహా యివ్వడానికి నియోగింపబడినారు దీనినిబట్టి యీసారి సమితి సమావేశంలో ఆసియా విషయాన్ని ఆయా రాజ్యాలు ఎంత ప్రాధాన్యంగా గణించవచ్చునని తెలుస్తున్నది మరో విశేష మేమంటే యీసారి సమితి సర్వసభ్య సమావేశానికి 28 రాజ్యాల విదేశాంగమంత్రులు హాజరవుతున్నారు ఇంతమంది ఒక్కసారి సమితి సమావేశంలో పాల్గొనడం యిదే ప్రథమం.

ఆసియా రాజ్యాలకు సంబంధించి సమితి ఎగుతోక్కవలసిన గడ్డు సమస్యలలో ఒకటి కమ్యూనిస్టుచైనా విశ్వరాజ్య సమితిలో కమ్యూనిస్టుచైనా ప్రాతినిధ్య సమస్య పై అమెరికా వైఖరి, పశ్చిమ రాజ్యాలకు సంతృప్తికరంగాలేదు అమెరికా యీ వైఖరి అవలంబించడం మూలంగా రష్యా ప్రచారానికి చాలా అనువుగా ఉన్నది అయితే కమ్యూనిస్టుచైనా ప్రాతినిధ్యాన్ని అమెరికా ప్రతిఘటించడానికి రాజకీయ కారణాలున్నవని తెలుసుకోవాలి వచ్చే నవంబర్‌లో అమెరికాలో కాంగ్రెసుకు ఎన్నికలు జరుగుతవి రిపబ్లికన్ పార్టీ ఆచైనా సమస్యను ఎన్నికల ప్రచార పాధనంగా వినియోగించుకోవాలని చూస్తున్నది. ఈ కారణంవల్ల, కమ్యూనిస్టుచైనాకు సమితిలో ప్రవేశ మివ్వడానికి విదేశాంగమంత్రి ఎచిసన్‌కు స్వతః యిష్టము ఎన్నికల కారణాలనుబట్టి తన యిష్టానుసారం వ్యవహరించలేక పోతున్నాడు అంతరంగికంగా క్షేత్రంలో తా మెదుర్కోవలసి వచ్చిన యిబ్బందులను సమితి సమావేశంలో అమెరికా బయట పెటజాలగుగదా? కమ్యూనిస్టు చైనా ప్రాతినిధ్యం సందర్భంలో ఇండియా ప్రవక్తి తరచు వస్తున్నది. చైనా ప్రాతినిధ్య సమస్యపై, సోవియట్‌రష్యా ఇండియాను తమవైపు తిప్పుకో గలుగుతుందని హెచ్చరికలు పుడాగా జరుగుతున్నవి కమ్యూనిస్టు చైనా గుర్తించిన బ్రిటన్ మొదలగు రాజ్యా

→ 8-వ పేజీ చూడుడు

బ్రిటిష్ విమానవాహక నౌకలో విధ్వంసక చర్య

నౌకాశాఖవారి విచారణ

లండన్, సెప్టెంబరు 17. 8,190 టన్నుల తేలికపాటు బ్రిటిష్ విమానవాహక నౌక 'ఇంప్రెస్సు'ను ధ్వంసముచేయుటకు రెండవ ప్రయత్నము జరిగినదా? అను విషయముపై విచారణ జరుగుచున్నదని నౌకాశాఖవారు నేటి రాత్రి ధృవపరిచిరి ఈ విమానవాహక నౌకఇంజన్లు బ్రిటిషున్ సిస్టములో యిమడకనుబడెనని సెప్టెంబరు 8 తేదీన ప్రకటన జరిగియుండెను 'నౌకకు ఎంత నష్టము కలిగినదో సరిగా తెలియగ నౌకకార్యక్రమములో మార్పేమియు లేదు' అని నౌకాశాఖ ప్రతినిధి చెప్పెను శుక్రవారమునాడు 'సంప్రెస్సు' ప్లైగ్‌తోనుండి ఫ్రాట్టరు పడబయలుదేరి వెళ్లెను.

పశ్చిమయూరపు అస్త్రధారణవిషయమై ఉత్తరఅట్లాంటిక్ మండలి కృషి

అంతర్జాతీయ సేనలో పశ్చిమ జర్మనులను చేర్చడానికి ఫ్రెంచివారి అసమ్మతి

న్యూయార్కు, సెప్టెంబరు 18: పశ్చిమ యూరపును యుద్ధసన్నద్ధం చేయుటకుగాను తుది పథకం తయారు చేయడానికై ఉత్తర అట్లాంటిక్ ఒడంబడిక దేశాల విదేశాంగ మంత్రులు నేడిక్కడ సమావేశమైనారు.

పశ్చిమ యూరపు అంతర్జాతీయ సేనలు పశ్చిమ జర్మనులను చేర్చడం విషయమై రాజకీయ వేత్తలు, ప్రవీణులు వారాంతం సమావేశాలు చురుకుగా జరిపినప్పటికి నిన్న రాత్రి ఎంతో పొద్దుపోయి కూడా ఏకీభావం కుదరలేదు జర్మను పౌనికులను చేర్చుకొనడానికి కాలం సమయం కాలేదని ఫ్రెంచివారంటున్నారు ఈ విషయం ఇంకా చర్చలు జరగవలసి ఉన్నది.

సమస్యిరక్షణ సమస్యగురించి అట్లాంటిక్ ఒడంబడిక దేశాలు సమష్టివిధానం ఒకటి నిర్ణయించవలసి ఉన్నది యూరపు దేశాల కృషి హెచ్చవలని అమెరికా అడుగుతున్నది

జర్మనీలో మిత్రరాజ్య ఆక్రమణ విధానం గురించి తమ నిర్ణయాలు ప్రకటించడానికై అగ్ర విదేశాంగ మంత్రిత్రయంవారు ఈ వారంలో సమావేశమౌతారని తెలుస్తున్నది.

నేటి సమావేశంలో ఆమోదింప బడవలసి ఉన్న యూరపు రక్షణ [illegible] తయారు చేయడానికిగాను నిన్న [illegible] కృషి సాగి, ఎన్నో సమావేశాలు [illegible] ఇందులో జర్మనీ చేరికగురించి [illegible] వైఖరి మార లేదని నిన్న ఫ్రెం[illegible] ప్రతినిధి ఒకడు చెప్పాడు. ఈ సు[illegible]యం నిర్ణయించడానికిగాను ఉత్త[illegible]ంటికు దేశాలు అమెరికా తగినంత వ్యవధి ఇవ్వలేదని కూడా చెప్పబడింది.

ఇటలీలో ప్రచండమైన గాలివాన

ఉత్తర ఆల్పైన్ ప్రాంతమంతా హిమమయము

మిలన్, సెప్టెంబర్ 17. ప్రచండమైన గాలివానలు ఇటలీని ఆదివారం ఉండి యీవైపు ఉత్పాతలాడించిన మీదటి ఉత్తర ఆల్పైను సరిహద్దు ప్రాంతమంతయు హిమమయమైపోయెను. ఈ గాలివాన మూలముగ కొన్ని మరణములు, కొంత నష్టము కలిగెను 4,600 అడుగుల యెత్తుకు పైగానున్న ప్రాంతములలో మంచు దట్టముగా పడినదనియు, 6,500 అడుగుల ఎత్తు ప్రాంతములలో 4 అంగుళముల దట్టమైన మంచుపడినదని తెలియుచున్నది ఇటాలి కోలలు ఎండి విపరీతముగా కాసినమీదట ఇటాలియన్ రివిరాలో తుపానువచ్చెను యీతుపాను తగిలి చెట్లు సమూలముగా పడిపోయెను. ఇంటికప్పులు కొట్టుకొనిపోయెను. పదేళ్లలో ఇటలీ జలమయమైపోయెను. ఆ ప్రాంతములో ఒక స్త్రీ తాను నివసించుచుండిన కొండపక్కలచేరి క్రింది ప్రవాహములో పడి మరణించెను. విపరీతమైన రొండలు కాసిన తర్వాత వచ్చిన శీతకాలము బహు దుర్భరమగునుండునని ఇటాలియన్ వాతావరణ శాస్త్రజ్ఞులు చెప్పుచున్నారు

త్రివర్ణ పతాక చ్ఛాయలలో పూర్ణ ఏకీభావ ప్రదర్శనం

టాండన్ అధ్యక్షపదవీ స్వీకారం

గాంధినగర్, సెప్టెంబర్ 18: భారత జాతీయ కాంగ్రెస్ 56 వ మహాసభలో చర్చించే అంశాలను నిర్ణయించే నిమిత్తం విషయ నిర్ణయ సంఘం నేటి మధ్యాహ్నం 2-45 గంటలకు నాసిక్ విమానాశ్రయంలో ప్రత్యేకంగా ఏర్పాటయిన స్థలంలో పురుషోత్తమదాస్ టాండన్‌గారి అధ్యక్షతన సమావేశం ప్రారంభించింది. ఆహ్వాన సంఘం కోరిక ననుసరించి ఈ సభాస్థలిని అతి నిరాడంబరంగా అలంకరించారు. ఏ. ఐ. సి. సి గా సభ్యులు మొదట సమావేశమైనప్పుడు, డా॥ పట్టాభిగారు అధ్యక్షత వహించి, చిన్న ఉపన్యాసానంతరం అధ్యక్ష పదవిని టాండన్‌గారికి అప్పగించారు. అంతట అదే విషయనిర్ణయసభగా మారింది.

సమావేశపు పందిరిలో 3 వేలమంది కూర్చోటానికి అవకాశం ఉన్నది. అర్ధ చంద్రాకారంలో ఉన్న వేదికమీద కాంగ్రెస్ అధ్యక్షుడు, తదితర అగ్రనాయకులు కూర్చుని ఉన్నారు దీని వెనుకగోడమీద కారణ జన్ములయిన పండిత నెహ్రూ, ఉపప్రధాని సర్దార్ పటేల్, భారత రిపబ్లిక్ అధ్యక్షుడు డా॥ రాజేంద్ర ప్రసాద్‌గార్ల చిత్రాలు అలంకరించారు. వీటికిపైగా, పండిత నెహ్రూతో ఛలోక్తి విసిరి మనసారనవ్వుతూ ఉన్న గాంధీమహాత్ముని ఛాయాచిత్రం ఉన్నది. వేదిక పైభాగంలో ఎగరవేయబడిన జాతీయ త్రివర్ణ పతాకం గంభీరంగానూ, తీవిగాను ఆడుతున్నది.

విషయనిర్ణయ సంఘసమావేశం ప్రారంభం కావటానికి రెండుగంటల ముందునుంచే సభ్యులు తమ 'బ్యాడ్జీల' కోసం పందిరిదగ్గర బారులు తీర్చి నిలబడ్డారు.

కార్యవర్గంలో పూర్తి ఐక్యత

ఇంతవరకూ గాంధీనగరానికి వచ్చిన ఎ ఐ సి సి. సభ్యులు, ప్రతినిధులు కాంగ్రెసు భవిష్యత్తునుగురించి నిశితంగా చర్చిస్తున్నారు అయితే రాజకీయాల్లో మచుకు పండితనెహ్రూ విధానంలోని ప్రతి అంశమూ పూర్తిగా సమర్థింపబడుతున్నది. అందువల్ల పత్యర్థి పక్షాలు బలాబలాలు పరీక్షించుకోగలవనీ, చీలిక రాగలదనీ చెప్పే జోస్యాలు అణిగిపోయి, మళ్లీ కార్యవర్గం పూర్తి ఐక్యతతో, మంచి కట్టుమీద నిలవ గలిగింది.

దేశాన్ని ఎదుర్కొంటున్న అనేక ప్రధాన సమస్యలపట్ల కొత్త అధ్యక్షుడు టాండన్‌గారు వెలిబుచ్చినట్లు చెప్పబడ్డ అభిప్రాయాలు కొన్ని వర్గాలకు, ఒక ఘట్టంలో, ఆందోళన కలిగించినవి. కాని గడచిన రెండు రోజులలోనూ కార్యవర్గం జరిపిన చర్చలవల్ల సందేహాలన్నీ తొలగిపోయినవని అభిజ్ఞవర్గాలవల్ల తెలియవచ్చినది.

అధ్యక్షుడికి ప్రధానితో విభేదాలులేవు

కొత్త అధ్యక్షుడి అభిప్రాయాలు, ప్రధాని అభిప్రాయాలతోనూ, ఆయన సహచరుల అభిప్రాయాలతోనూ ఏకీభవిస్తున్నవని ఉద్ఘాటింపబడుతున్నది.

పార్లమెంటరీబోర్డు వ్యవస్థపై చర్చ

ఈ వేళ మధ్యాహ్నం విషయ నిర్ణయ సంఘ సమావేశంలో చర్చకు రాబోతున్న కార్యవర్గ తీర్మానాలు చాలావరకు జయపూర్ మహాసభ తీర్మానాల ననుసరించే ఉన్నవి. ఇప్పుడు పరిష్కారం కావలసిన దల్లా ఇకముందు పార్లమెంటరీబోర్డు నిర్మాణం ఎట్లా ఉండాలి అన్న సమస్యే దీని మీద అగ్రనాయకులంతా చర్చించేట్లు కనిపిస్తున్నది

అఖిల భారత కాంగ్రెసు కమిటీ కొత్త సభ్యులు యీవన్నంగి నేటి మధ్యాహ్నం 2-45 గం డా॥ పట్టాభిగారి అధ్యక్షతన సమావేశమైనారు వాలంటీరుదళం వందేమాతరం గీతాలాపనతో సభా కార్యక్రమం ప్రారంభమైంది కాంగ్రెసు మాజీ అధ్యక్షులు బాబు పురుషోత్తమదాస్ టాండన్ గారు, వారి సతీమణి సభా కార్యక్రమాన్ని ఉపక్రమిస్తుండగా వచ్చారు. రాజాజీ వారికి స్వాగతం చెప్పి వేదికపైకి తీసుకొనివెళ్లారు

భారత ప్రధాని నెహ్రూ, ఉప ప్రధాని పటేల్, తదితర కేంద్ర మంత్రులు, కాంగ్రెసు కార్యవర్గ సభ్యులు సభా వేదికపై ఆసీనులైనారు సర్దార్ పటేల్ ప్రత్యేకంగా కుర్చీలో కూర్చున్నారు.

టాండన్ పదవీ స్వీకారం

ఏ ఐ. సి. సి. సమావేశంలో డా॥ పట్టాభిగారి ఉపన్యాసం పూర్తిఅయిన తర్వాత టాండన్‌గారు అధ్యక్షస్థానాన్ని 8 గం॥కు అలంకరించడం జరిగింది. కాంగ్రెసు శక్తివంతమైన, సజీవమైనసంస్థగా భాసిల్లేటట్లు చేయవలసిందని పురుషోత్తమదాసు టాండన్ గారు అధ్యక్షస్థానాన్ని అలంకరిస్తూ ఉద్బోధించారు. దేశానికి సేవచేయాలనే ఏకైక లక్ష్యంతో తాను ఈ నూతన పదవిని స్వీకరిస్తున్నానని కూడా టాండన్ గారన్నారు. సభ్యులందరూ ఒకక్షణంపాటు లేచినిలుచుని, మెజారిటీ ఛలోక్తినీ దేవి పోశీ గురూజీ, గోపీనాథ్ భార్గవ్‌లాయ్, మొదలైన మృతజాయకులఎడ తమ పూజ్యభావాన్ని ప్రస్ఫుటంచేశారు

సంతాప తీర్మానం

అంతట ఈ జాయకులందరినీ సంస్మరిస్తూ కళా వెంకట్రావుగారు ఒక సానుభూతి తీర్మానాన్ని ప్రతిపాదించారు.

అస్సాం మొదలైన ప్రాంతాలలో ప్రకృతి విలయ తాండవంవల్ల అపారంగా బాధపడ్డ

1-వ పేజీ తరువాయి

'ఇండియా చైనాలమైత్రి ప్రపంచ శాంతికి దోహదం కాగలదు'

భారతరిపబ్లిక్ అధ్యక్షునికి యోగ్యతా పత్రాలను సమర్పిస్తూ చైనా రాయబారి అభిభాషణ

న్యూఢిల్లీ సెప్టెంబరు 18 "ఇండియా, చైనాల మధ్య నూతన రాయబార సంబంధాలే ఉండడంవల్ల ఉభయ దేశాల ప్రజలకు అవాదిగా ఉన్న మైత్రి దృఢమౌతుందని అంతేగాదు యీ సంబంధబాంధవ్యాలు, సాధ్యంగా కొనసాగినట్లయితే, ఆసియాలోనూ, మన స్తప్రపంచంలోనూ శాంతిస్థిరతకు తోడ్పడగలవు" అని చైనా రిపబ్లిక్ రాయబారి జనరల్ యుకాన్‌చుంగ్ సీన్, భారత రిపబ్లిక్ అధ్యక్షుడైన డా॥ రాజేంద్ర ప్రసాద్‌కు, రాయబార యోగ్యతా పత్రాలను, చైనా రిపబ్లిక్ అధ్యక్షుని లేఖను సమర్పిస్తూ అన్నాడు

భారత రిపబ్లిక్ అధ్యక్షుడు డా॥ రాజేంద్రప్రసాద్ చైనా రాయబారికి స్వాగత మొసంగుతూ యిలా అన్నారు. "శతాబ్దాల తరబడిగా అవిచ్ఛిన్నంగా ఉభయ దేశాల మధ్య నెలకొనిఉన్న మైత్రిని, యీ నూతన రాయబార సంబంధాలు మరింత దృఢమొనర్చగలవు ఉభయజాతులమధ్య స్నేహాన్ని అభివృద్ధిచేసే నిమిత్తం, రాయబారి చేసే ప్రయత్నాలకు, భారతప్రభుత్వం చేయూత నివ్వగలదు"

రాజేంద్రప్రసాద్ హిందీలో యీ సమాధానం యిచ్చారు. దీనిని చైనాభాషలోకి ఎ. ఎ. ఏరాన్ పై అనువదించి చెప్పాడు. ఇతను భారతప్రభుత్వ చైనాభాషా పండితుడు.

ప్రభుత్వభవనంలోని నాట్యశాలలో చైనా రిపబ్లిక్ రాయబారి తన యోగ్యతా పత్రాలను అధ్యక్షునికి సమర్పించాడు జనరల్ యూకాన్‌చేన్ మధ్యాహ్నం 12 గం॥ 15 ని॥లకు ప్రభుత్వభవనానికి వచ్చాడు. చైనా రిపబ్లిక్ జాతీయగీతం ఆలపింపబడింది. ప్రభుత్వభవన ఆవరణంలో, రక్షకభటులు రాయబారికి అభివందన పురస్సరంగా విద్యాసప్రదర్శన జరిపారు.

చైనా రిపబ్లిక్ అధ్యక్షునివద్దనుండి తాను తెచ్చిన లేఖను చదివాడు. చైనాభాషలో ఉన్న యీ లేఖను, రాయబార కార్యాలయ కార్యదర్శి ఇంగ్లీషులోకి తర్జుమాచేసి చదివాడు.

పర్చూరే విడుదలకు కేంద్రప్రభుత్వ ఉత్తర్వు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 18 రాజకీయాలలోగాని, హింసాయుతమహాసభ వ్యవహారాలలోగాని, యే విద్రోహకర సంస్థలోగాని పాల్గొనని పూచీ యిచ్చినందున, డా॥ యస్. పర్చూరేను విడుదల చేయుటకు భారత ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. డా॥ పర్చూరే మహాత్మాగాంధి హత్యకేసులో ముద్దాయిగా ప్రత్యేక న్యాయస్థానంచే శిక్ష విధింపబడినాడు అప్పీలులో తూ. పంజాబు కోర్టుచే విడుదల చేయబడి, ఏప్రిల్ 50 లగాయతూ మళ్లీ నిర్బంధంలో ఉన్నాడు.

పాంక్రోమోసా 32° తో

మీరు పొరపాటు చేయరు

దిగుమతి నిర్బంధములవల్ల, తెవాడ్డు పాంక్రోమోసా ఇండియాలో గత, ఆరునెలలనుండి లభ్యమై యుండలేదు దిగుమతి లైసెన్సులు జారీ చేయబడినవనియు, ప్లేటులు యివుడు వున్నవనియు తెలుపు పంతనిండు నున్నాము

SOLE IMPORTERS:
Allied Photographics Limited

సోల్ ఇంపోర్టర్లు:
అలయిడ్ ఫోటోగ్రఫిక్సు లిమిటెడ్.
బొంబాయి - కలకత్తా - మద్రాసు.

అహమ్మదాబాదులో ప్రచండమైన గాలివాన: ఆస్తి, ప్రాణనష్టం

అహమ్మదాబాదు, సెప్టెంబరు 17: అహమ్మదాబాదులోను, పరిసరప్రాంతాలలోను ఈవేళ ప్రచండమైన గాలివానకొట్టి, ఆస్తి, ప్రాణనష్టం చాలా సంభవించింది; టెలిగ్రాఫ్, టెలిఫోను స్తంభాలు, చెట్లూ ఎక్కడి వక్కడ దారికడ్డంగా పడిపోయినవి. బస్సుసర్వీసు నిలిచి పోయింది.

నగరంలోని పల్లపు ప్రదేశాలన్నీ జలమయమై పోయి పేదవారి గుడిసెలూ, పక్కా ఇళ్లుకూడా చాలా కూలిపోయినై.

గంటకు 80 మైళ్ల వేగంతో రయిమని వీస్తూ నిన్న రాత్రి ఒంటి గంటకు ఈ తుపాను ప్రారంభమైంది నిన్న తెల్లవారుజాము మొదలుకొని ఈ వేళ సాయంత్రం 5 30 గంటల వరకు అంటే 21 గంటల వ్యవధిలో మొత్తం 21 4 అంగుళాల వాన కురిసిందని వాతావరణ కార్యాలయంవారు ప్రకటించారు ఒక మనిషి గోడ కూలిపడి గిన్నెరు మనుష్యులు నిరాశ్రయులైనారు; ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు గాయపడ్డవారిని ఆసుపత్రికి చేర్చడమైంది సబర్మతీ కాందిశీకశిబిరం జలమయమై పోయి నందున అక్కణ్ణించి కాందిశీకుల నందర్నీ ఒక స్పెషల్ రైలుమీద అహమ్మదాబాదుకు

8-వ పేజీ చూడుడు

ఫ్రాన్సులో ఆయుధ సమీకరణ కార్యక్రమం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 16 ఫ్రెంచి రాడికల్ పార్టీ (ప్రభుత్వ పక్షం) కాంగ్రెస్ నేడిచ్చట సమావేశమై ఆయుధ సజ్జీకరణ కార్యక్రమాన్ని తీర్మానించింది.

ఈ సమావేశంలో మాజీ ఫ్రెంచిప్రధాని ఎడ్వర్డ్ డలాడియర్ ఉపన్యసిస్తూ ఫ్రాన్సు సాయుధంకావాలని, అంతరంగికంగా ప్రబలంగావున్న సంక్షోభాలను జాగ్రత్త చెయ్యాలని హెచ్చరించారు.

గంటల పంచాంగం

వికృతి సం॥ భాద్రపద శు॥ అష్టమి 1950 సం॥ సెప్టెంబరు 19 మంగళవారం

సూర్యో॥ అష్టమి ప 1-22 మూ॥ రా 9-26 వర్జ్యం ఉ 6 18 ల 7-44 శు॥

శు॥ నవమి సెప్టెంబరు 20 బుధవారం బు॥ నవమి ప 11-39 పూర్వా॥ రా 8-34 వర్జ్యం ఉ 6 41 ల 8-18 శు॥

ఆంధ్రపత్రిక

వికృతి సం॥ భాద్రపద శు॥ అష్టమి మంగళవారం

ఇజ్రాయిల్ పరిగణన

ఇజ్రాయిల్ రాజ్యమును గుర్తించుటలో భారతప్రభుత్వము వాస్తవిక దృష్టితో, వివేకముతో ప్రవర్తించినది. ఐక్యరాజ్యసమితి తీర్మానముప్రకారము పాలస్తీనా విభజన జరిగినది. విభజన ఫలితముగ ఏర్పడిన ఇజ్రాయిల్ రాజ్యమునకు సమితి సభ్యత్వము లభించుటేగాక, సమితి సభ్యత్వము గల దాదాపు నలువది రాజ్యములు ఇజ్రాయిల్‌ను ప్రత్యేక రాజ్యముగ గుర్తించెను. చైనాలో ఏర్పడిన కమ్యూనిస్టు ప్రభుత్వమును పరిగణించిన భారతప్రభుత్వము పాలస్తీనాలో ఏర్పడిన యూదు ప్రభుత్వమును గుర్తింపక యుండజాలదు

యూదు రాజ్యము ఏర్పడిన తరువాత ఆ రాజ్యమును గుర్తించుటకు భారతప్రభుత్వము దాదాపు రెండు సంవత్సరముల వ్యవధి తీసుకొనుటే సమర్థనీయముగాదు. ఏ దేశమునైనను ఏ ప్రభుత్వమునైనను గుర్తించుటలో గమనింపవలసిన ప్రధానాంశములను పండిట్ నెహ్రూ కమ్యూనిస్టు చైనా పరిగణన సందర్భమున అనేక పర్యాయములు వెల్లడించియుండెను కమ్యూనిస్టు చైనా పరిగణనకంటె హస్తవమునకు ఇజ్రాయిల్ పరిగణనకు అభ్యంతరములు చాలతక్కువ. భారత ప్రభుత్వము ఆ అభ్యంతరములను గణింప నవసరముకూడ లేదు

అరబ్ రాజ్యముల అభిమతమునకు విరుద్ధముగ ఇజ్రాయిల్‌ను పరిగణింపగల సాహసము భారత ప్రభుత్వమునకు లేకుండుటే ఈవిషయమై ఒక నిర్ణయమునకు వచ్చుటకు ఇంత వ్యవధి కావలసివచ్చెను. పాకిస్తాన్ విషయమున ఇప్పటికంటె కఠినమైన విధానమును అనుసరింపలేకపోవుటకును అరబ్ రాజ్యముల వైఖరి ఎట్లుండునో యను భయ సందేహములే కారణము ఏ సమస్యపై నైనను ఒక నిర్ణయమునకు వచ్చునందర్భమున అన్ని విషయములను సమగ్రముగ విచారింపవలసియుండును. కాని కేవలము ఒక వర్గము తన నిర్ణయమును హర్షింపదేమోనను సందేహముతో న్యాయమైన నిర్ణయమునకు వచ్చుటకు భారతప్రభుత్వము వెనుకాడ నవసరము లేదు.

ఇజ్రాయిల్‌ను పరిగణించుటపై విదేశాంగశాఖోద్యోగి ఒకడు వెల్లడించిన విషయములనుబట్టి అరబ్ రాజ్యములవైఖరికి భారత ప్రభుత్వ మిచ్చు ప్రాముఖ్యతే ఈవిషయమై ఇంత కాలహరణమునకు కారణమని స్పష్టమగుచున్నది ఇజ్రాయిల్‌ను పరిగణించినంతమాత్రమున ఇతర అరబ్ రాజ్యములతో భారత దేశమునకున్న స్నేహ సంబంధములకు భంగము కలుగదని, కేరూసెలం, అరబ్ కాందిశీకుల విషయములో భారతప్రభుత్వము అరబ్ రాజ్యముల వాదమునే బలపరిచగలదని ప్రత్యేకించి ఈ సందర్భమున ప్రకటింపవలసిన అవసరము లేదు.

ఇజ్రాయిల్‌ను భారత దేశము పరిగణింపనందున, పాలస్తీనా తిరిగి అరబ్ వశము గాదు. పాలస్తీనా అరబ్ ప్రాంతము విషయమున అరబ్ రాజ్యములమధ్య ఏర్పడిన విభేదముల పరిష్కారము కావు. ఇజ్రాయిల్‌ను భారతప్రభుత్వము గుర్తించినందున మధ్యప్రాచ్య, సమీపప్రాచ్య వ్యవహారములందు గణనీయమైన మార్పు కూడరాదు. కమ్యూనిస్టు చైనాను గుర్తింపవలసినదిగ భారతప్రభుత్వము ఈజిప్టును కోరియుండెను. ఈజిప్టు నిరాకరించుటవలన భద్రతామండలియందు మావ్ సేటుంగ్ ప్రభుత్వ పరిగణనకు అవసరమైన ఓట్ల సంఖ్య వచ్చియుండలేదు. ఈజిప్టు తిరస్కృతికి ఇజ్రాయిల్‌ను భారతప్రభుత్వము గుర్తించుట ప్రతీకారము కాదు పైగ మ్యూనిస్టుచైనా పరిగణన విషయములో భారతప్రభుత్వము తీసుకొనుచున్న చర్యలకు, అనుసరించుచున్న విధానమునకు ఇజ్రాయిల్ పరిగణన అనుగుణముగ నున్నది. సమితి సభ్యత్వము కలిగి దాదాపు నలువది దేశములచే పరిగణింపబడి, రెండు సంవత్సరములుగ వర్ధిల్లుచున్న ఇజ్రాయిల్ రాజ్యమును పరిగణింపక, భారత దేశము కమ్యూనిస్టు చైనా పరిగణనకు ఎంత కృషి చేసినను ప్రయోజనము ఉండదు ఇపుడు ఇజ్రాయిల్‌ను పరిగణించుటవలన భారతప్రభుత్వము యెడల, కమ్యూనిస్టు చైనా పరిగణన విషయమున అమెరికా విధానము కొంత మార్పు చెందవచ్చును. ఇంత ఆలస్యముగనైనను భారతప్రభుత్వము ఇట్టి సముచితనిర్ణయమునకు రాకల్గినందుకు విదేశాంగశాఖను అభినందింపవలెను.

'బ్రిటిష్ కమ్యూనిస్టు పార్టీని నిషేధించాలి'

ట్రాన్స్‌పోర్టుసంఘ కార్యదర్శి ప్రకటన

లండన్, సెప్టెంబరు 18 బ్రిటన్ ట్రాన్స్‌పోర్టు కార్మికులసంఘ కార్యదర్శి ఆర్థర్ డేకిన్ బ్రిటిషు కమ్యూనిస్టుపార్టీని నిషేధించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరారు.

నిన్న బ్రిటిష్‌కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి హారీపాలిట్ ట్రాన్స్‌పోర్టు కార్మికులయూనియన్ నాయకత్వం మారాలంటూ చేసినఉపన్యాసానికి ప్రత్యుత్తరంఇస్తూ ఆర్థర్ డేకిన్ ఈ మాటలనేశారు

బ్రిటిష్‌ప్రభుత్వం కమ్యూనిస్టు పార్టీమీద చటబద్ధమైనచర్యలు తీసుకోవాలి కమ్యూనిస్టుపార్టీ బ్రిటన్‌లో అందరకు తెలిసినరాజకీయాల ద్వారా పరిశీలిస్తే ఒకరాజకీయపక్షం అని అనేందుకు వీలుకనిపించదు. బ్రిటన్‌మీద బ్రిటిష్‌ప్రజలమీద అదొక పెద్ద కుట్రలాగా ప్రవర్తిస్తుంది అన్నారు

గతఎన్నికల్లో ఓడిపోయిన దగ్గరనుంచి హారీపాలిట్ బ్రిటిష్‌ట్రేడ్ యూనియన్ ఉద్యమంమీద పోరాటంప్రారంభించాడని, నిన్నటి ఆయనప్రకటన అందులో ఒక భాగమేనని డేకిన్ స్పష్టంచేశారు.

లండన్‌లో ప్రస్తుతం అధికారహోదాలో జరుగుచున్న సమ్మె కపటినుంచి వచ్చినదేగలదని లండన్ ట్రాన్స్‌పోర్టు కార్యకారిణీసంఘం వారు ప్రకటించారు.

నగరంలోని బస్సుపనివాండ్రు సమావేశం ఇంతకుపూర్వం జరిగింది ఈ సమావేశంలో సమ్మెకు దిగిన 18 వేలమంది పనివాండ్రు వెంటనే పనిలో ప్రవేశించాలని తీర్మానించారు ఆ తరువాత రోజుల్లో బస్సు డిపోలు సమ్మెనుండి ఉపసంహరించుకొన్నాయి.

అనధికార హోదాలో జరుగుచున్న ఈ సమ్మె కారణంగా నగరంలో సగం బస్సులు పనిలేకుండా పడివున్నాయి లండన్ రేవు పనివాండ్రుసమ్మెకూడా ఇందులో చేరవలసినంది కొంత ప్రభావం జరిగింది.

ఈసమ్మెతీరులు ఎక్కువ కాలాన్న కొరకే ఆధారంగా జరుగుచున్నది కాని బ్రిటిషు కార్మికమంత్రి జార్జి ఇలార్స్ ఈ సమ్మెను కమ్యూనిస్టులు రెచ్చగొట్టారని పార్లమెంటులో ప్రకటించారు. ట్రాన్స్‌పోర్టు యూనియన్ కార్యదర్శి ఆయన్ను సమర్థించారు. బ్రిటిషు పరిశ్రమలు సరిగ్గా కొనసాగకుండా చూడటమే కమ్యూనిస్టుల ఆశయంగా కనిపిస్తున్నదని ఈయన అన్నారు బస్సుపనివాండ్రు, రేవుపనివాండ్రు ఈ ట్రాన్స్‌పోర్టు యూనియన్‌కు చెందినవారే.

ఇండోచైనాలో ఖైదీలు

సెయిగన, సెప్టెంబరు 17 ఇండోచైనాలో ఫ్రెంచి సైనికాధికారులు తమ వశమునందున్న 50 మంది వైట్ మిలిటరీలను ఖైదీలను వయట్ మిన్ వారికి అప్పజెప్పారు వైట్ మిన్ అధికారులు తమవశమునున్న 52 మంది ఫ్రెంచి సివిలియన్లను ఫ్రెంచి అధికారులకు అప్పజెప్పారు ఫ్రెంచిఖైదీలలో 7 పురుషులు, 21 స్త్రీలు, కలరు తిక్కివారు బాల్లు 14 ఏండ్ల వయస్సుమధ్య పిల్లలు.

"మీశక్తి సామర్థ్యాలను వృథా చేయకుండ దేశ సంపద అభివృద్ధికి కృషిచేయండి"

భారత యువకులకు పటేల్ ఉద్బోధ

మహారాష్ట్రయువజనకాంగ్రెస్ సభలోసర్దార్ ప్రసంగం

గాంధీనగర్, సెప్టెంబరు 17: "విదేశ రాజకీయ సిద్ధాంతాలతోను, స్వార్థ సంకుచిత రాజకీయాలతోనూ మీ శక్తిసామర్థ్యాలను వృథా చేయక, జాతీయ సంపదను అభివృద్ధిచేసి దేశాన్ని స్వయంపోషకమొనర్చే విషయం ఆలోచించండి. దారిద్ర్యాన్ని నిర్మూలించడము, కోటానుకోట్ల భారతప్రజానీకానికి జీవన భృతి కల్పించడము—యువకుల ప్రధానకర్తవ్యం. దేశసంపదను పెంపొందించుటకు దీక్షతో కృషి చేసెడెడల, గాంధీజీ నిర్దేశించిన నిర్మాణకార్యక్రమముపైనా, ఖాదీ ప్రచారము మొదలైన యితర కార్యక్రమాలపైనా దృష్టి కేంద్రీకరించే మెడల యీ కర్తవ్యాన్ని యువకులు నెరవేర్చగలుగుతారు "అని భారత ఉపప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ యీ సాయంకాలము మహారాష్ట్ర యువజన కాంగ్రెసుమహాసభలో ఉపన్యసిస్తూ, భారతియువజనుల కర్తవ్యాన్ని నిర్దేశించారు.

భారతదేశంలో ప్రస్తుత విద్యా విధానం అనుక్రమంగానూ, అనుపయుక్తంగానూ ఉన్నదని చెబుతూ, యీ విద్యావిధానాన్ని వీలైనంత త్వరలో మార్చి వేయడం అవసరమనీ అన్నారు కేవలం విశ్వవిద్యాలయాల ఎట్టుములను పొంగుటే, ప్రస్తుత విధానానికి పరమార్థంగా తోచుచున్నది. యీ "పట్టములను" ప్రదానం చేయడం వలన, విశ్వవిద్యాలయాలు యువకులకు మరేవిధంగానూ తోడ్పడుటలేదు ఉద్యోగాలకుకూడా యీ 'పట్టములు' చాలా పనికి మాలినవిగా ఉన్నవి. పట్టభద్రులు లందరికీ, ఉద్యోగాలుకూడా దొరకడం దుష్కరం"అని సర్దార్ చెప్పారు

ప్రస్తుతవిద్యావిధానాన్ని యేవిధంగా మార్చవలసిందీ సర్దార్ పటేల్ సూచించలేదు కాని యువకులకు, సాంకేతిక విద్యాభ్యాసం విషయంలో యెక్కువ అవకాశాలను కల్పించడం అవసరమని అన్నారు ప్రజలు తమ పనులను తామే చేసుకొని పోగలగడం నేర్చుకోవాలి తద్వారా దేశసంపదాభివృద్ధికి దోహదపడాలి

"పట్టభద్రులైన తరువాత ఉద్యోగాలు కొరకని యువకులంతా కమ్యూనిస్టులుగానో లేక, నేరస్థులుగానో తయారైపోతారు ఈవిధముగా యువకుల శక్తి సామర్థ్యాలు, సద్వినియోగం కాకుండా వృథా అవడం జరిగింది. కళాశాలలో విద్య ఆపే ప్రయోజనకరంగా లేకపోయినప్పటికీగూడా యిప్పుడు ఉన్నతి పాఠశాలలో మా కళాశాలలో మా క్లిక్కిరిసి ఉండడము, కొత్త విద్యార్థులకు ప్రవేశం నిరాకరించడము, చూస్తున్నాము. కలకత్తాలో, కళాశాలల్లోనూ ఉన్నతి పాఠశాలలలోనూ రోజుకుమాడు అంచెలుగా విద్యార్థులకు బోధన జరుగుతుండడం నేను చూచాను. ఇటువంటి పరిస్థితుల్లో, విద్యార్థులకు బోధించేవిద్య విద్యఅనిపించుకోదు కాబట్టి పాతవిద్యా విధానాన్ని మార్చివేసి, భారతీయయువకులకు, తద్వారా దేశానికి ఉపయోగపడే విద్యావిధానాన్ని నెలకొల్పాలి "

"యువతీ యువకులు పాశ్చాత్యాన్ని అలవర్చుకోవాలి ఏవారి గొప్పతనానికైనా, దాని ప్రజలసౌశీల్యమే ప్రతిబింబము ప్రార్థనరులైన ప్రజలు,అభ్యుదయాన్ని పొందలేరు. ఉత్కృష్టమైన పనులుసాధించలేరు. జీవితంలో స్వార్థానికి తావులేదనిఅనను ప్రతివారు తమఅవసరాలను, తమ కుటుంబావసరాలను మూచుకోవాల్సిందే అయితే, ఈ స్వార్థ చింతనే తమజీవిత పరమార్థమని అనుకోగూడదు ప్రతివ్యక్తికి దేశసేవాధర్మం అంటూఒకటి ఉన్నది. ఈ ధర్మనిర్వహణ బాధ్యత భారతీయ యువకులపైన యిపు డెక్కువగా ఉన్నది

మూడుసంవత్సరాల పాయంగలిగిన భారతి స్వాతంత్ర్య కిసువును పెంచి పోషించవలసిన బాధ్యత యిక యువకులైన మీఅందరిపైన పడుతుంది.

వర్ణవిభేదాలు, మతభేదాలు వీటినిపాటించడం చాలా సంకుచితదృష్టితో కూడినపనులు ఈ సంకుచితత్వ ప్రమాదానికి లోనుకావలదని భారతీయ యువజనులను నేను హెచ్చరిస్తున్నాను. మనిషికి మనిషికి ముఖ్య తారతమ్య భేదాలను పాటించే అల్పబుద్ధికి అతీతులమైన నాగరిక జీవులమనిపించుకోండి. భారతీయ జీవితంలో మతతత్వానికిగూడా తావులేదు బూజుపట్టి పాతపడి పనికిమాలినవైనవి వన్నింటిని తొలగించి, తత్స్థానే, పరస్పర ప్రేమ విశ్వాసము, అన్యోన్య గౌరవాలతో నిండి త్యాగ జాతి మత వర్ణ వివక్షతలతో నిండి త్యాగం లేకుండా భారతీయులంతా ప్రతివ్యక్తీ, మాతృదేశంపట్ల సోదరదేశీయులయెడ ప్రేమభావాన్ని పెంపొందించుకోవాలి పోదరులవలె, అన్యోన్యంగా జీవించేపద్ధతి భారతీయులు నేర్చుకోవాలి దేశ సౌభాగ్యాభివృద్ధికి చేయూ చేయూ కలిసి సర్వవిధాలా పాటుపడాలి భారతి దేశానికి లభించిన స్వాతంత్ర్యం కేవలం అస్థిపంజరం మాత్రమే దీనికి రక్త మాంసాలను చేర్చి రూపకల్పన చేయవలసి ఉన్నది ఈ పని చేయవలసినది యువకులే. ఇప్పటి జాతులంతా వయోవృద్ధులైనారు. త్వరలోనే వారికాలం గడిచిపోతుంది కాంగ్రెసు ఆశయాలకు సిద్ధాంతాలకు అంటిపెట్టుకొని, యీ బాధ్యతా నిర్వహణకు యువతీయువకులు సంసిద్ధం కావాలి "

"యువకులు వీరాడు కాంగ్రెస్ అంటే ఉదాసీనభావం ప్రదర్శిస్తున్నారని చెబుతూ సర్దార్ పటేల్ యిలా అన్నారు "

"యువకులు యీ నాడు కాంగ్రెస్‌లో తమకు అన్నమైనస్థానం పరిగ్రహించడం లేదు స్వాతంత్ర్య సమరం సాగేకాలంలో, యువతీ యువకులు కాంగ్రెస్‌లో చేరి స్వాతంత్ర్య సముపార్జనార్థం అనేకయిక్కట్టుల నభవించారు. కాని స్వాతంత్ర్యం లభించిన తరువాత పరిస్థితి మారింది. ఇతః పూర్వం కాంగ్రెస్ అంటే యువకులు ప్రదర్శించిన ఔత్సుక్యము, కాంగ్రెస్ ఆశయాలను సాధించే విషయంలో చూపిన పట్టుదల; యిప్పుడు అధ్యక్షస్థానము అంటే గౌరవం కాంగ్రెస్‌యెడ ఎవరిలో ఒక విధమైన నిర్లక్ష్యభావం ప్రబలింది ఇంగుకు కారణం లేమిటోమ అరయవలసి ఉన్నది. ఏమైనప్పటికీ, తాము కాంగ్రెస్‌ను కాపాడాలే, మరే సంస్థను లేదా ఎవరిని తామనుసరించాలో యువకులు తెలుసుకోవాలి మతసంస్థల ఆదుకుజాడల నమసరించారా దేశానికి వినాశం తప్పదు"

ప్రజల జీవన ప్రమాణాన్ని అభివృద్ధిపరచుటకు అనేక విధాలుగా యువకులు తోడ్పడగలరు. ఒకటి ఖాదీ ప్రచారము; ఒకప్పుడు స్వాతంత్ర్యానికి చిహ్నాలుగా పరిగ్రహించబడిన ఖాదీ యీనాడు నశించిపోతున్నది కాంగ్రెస్‌వాదులలోగూడా ఖద్దరు అంటే నిర్లక్ష్యం యేర్పడింది. పక్షమంగా ఖాదీ నినియోగంగురించి ప్రచారంచేస్తే, దేశంలో లక్షలాది ప్రజలకు జీవనోపాధి లభించగలదు

దేశంలో కోటానుకోట్ల ప్రజలు నిరుద్యోగులుగా ఉన్నారు. స్వాతంత్ర్య ప్రయోజన మేమిటో చాలామందికి బోధపడనేలేదు. వాస్తవానికి, మనకులభించింది రాజకీయ స్వాతంత్ర్యం మాత్రమే యథేచ్ఛగా మన భవిష్యత్తును నిర్మించుకోవడానికి, యీ స్వాతంత్ర్యంవల్ల వీలుకల్గినప్పటికీ, ప్రజలందరికీ, జీవనోపాధి కల్పించకుండా యీపని చేయలేము. ఈ నిరుద్యోగ ప్రజానీకానికంతకూ ఒక్క పరిశ్రమలలోనే తావుకల్పించలేము కాబట్టి కొంతమంది గాంధి నిర్మాణాత్మక కార్యక్రమం అవలంబించాలి ధనిక దరిద్ర ప్రజానీకం మధ్య అంతరాన్ని పూడ్చడం అవసరం. అయితే, పోలీజాన్నో, లేక మరే 'యిజాన్నో' అనుకూల అనూకూలంగా ఒక్కసారి బాధించడానికి పూనుకోకే పనిగాదు "మనం ఉత్పత్తిని ఎక్కువచేయాలి దానికి సక్రమంగా ప్రజలకు పంపిణీచేసి తద్వారా, ప్రజాజీవన ప్రమాణాభివృద్ధికి దోహదపడాలి "

ఉపన్యాసాన్ని ముగిస్తూ, మహారాష్ట్ర యువకులు, స్వాతంత్ర్యప్రయోజనాన్ని కాంక్షించే సంకుచితదృష్టిని, చిలిపి తగాదాలను విడనాడి, దేశస్వాతంత్ర్య రక్షణకు సిద్ధంకావాలని సర్దార్ పటేల్ ఉద్బోధించారు

దక్షిణాఫ్రికా భారతీయ కాంగ్రెస్

అధ్యక్షుడుగా దాదూ ఎన్నిక

జోహాన్స్‌బర్గ్, సెప్టెంబరు 17 దక్షిణ ఆఫ్రికా కమ్యూనిజం నివారణ బిల్లు కింద అగ్రగణ్యులైన కమ్యూనిస్టులలో ఒకడుగా పేర్కొనబడిన డా॥ యూసుఫ్ దాదూ ఈ వారం దక్షిణ ఆఫ్రికా భారతీయ కాంగ్రెసు అధ్యక్షుడుగా ఎన్నుకోబడ్డాడు.

డా॥ దాదూ బహిరంగ సమావేశాలలో పాల్గొనకూడదని ప్రభుత్వం నిషేధించి ఉండటంవల్ల కాంగ్రెసు వార్షిక సమావేశం రహస్యంగా జరుపబడింది

దక్షిణ ఆఫ్రికా ప్రభుత్వపు జాతివివక్షత విధానాన్ని తుదముట్టించవలసిందనీ, నైరుతి ఆఫ్రికా విషయమై ఐక్యరాజ్యసమితి తీర్మానాన్ని దక్షిణాఫ్రికా ప్రభుత్వం శిరసావహించేట్లు చేయవలెననీ, ఐక్యరాజ్య సమితికి విజ్ఞప్తిచేస్తూ తీర్మానాలు చేయబడినవి జాతి కాశనాలు అనే పేరుతో దక్షిణాఫ్రికా ప్రభుత్వం ఇటీవల చేసిన శాసనాలన్నింటినీ పేర్కొని దక్షిణాఫ్రికా ప్రభుత్వం ఐక్యరాజ్య సమితి తీర్మానాలను మరీ ఈ విషయంలో కూడా తృణీకరించటం జరిగిందనీ, కేవలం తృణీకరించటమేగాక, శ్వేతేతర జాతులపై ప్రభుత్వం ఇంకా ఎక్కువ నిర్బంధాలు కష్టాలు విధించి మరీ బాధించుటలో జాగ్రత్తపడినీ, తీర్మానాలలో పేర్కొనబడ్డాయి. పరిస్థితులు ఇట్లుగా కొంతకాలంపాటు సాగనిచ్చి పట్టయితే, వివిధ జాతులమధ్య విద్వేషాలు బహిరంగంగా ప్రజ్వలించే సూచనలు ఉన్నదనీ, ఇట్టివి సంభవించకుండా ప్రపంచ శాంతి భద్రతలకు విపత్కరంగా పరిణమించకలదనీ, ఐక్యరాజ్యసమితికి ఈ తీర్మానంలో హెచ్చరిక చెయ్యటం అయింది కొరియాలో శాంతి భద్రతలకు సెలవుకాలంటే, మంగు కమ్యూనిస్టు చైనాకు భద్రతామండలిలో స్థానం ఇవ్వటనీ, అటంబాంబు నిల్వలను ధ్వంసం చేసి అటంబాంబు నిర్మాణాన్ని నిషేధించాలనీ, కోరుతూ మరో రెండు తీర్మానాలు చేయబడినవి.

అమెరికన్ టాంకుల నిర్మాణంలో లోపాలు

సైనిక నిపుణుల పరిశీలన

హీడెల్‌బర్గ్, సెప్టెంబరు 14 అమెరికాలో జరుగుచున్న సైనిక విద్యాశాలలో పాల్గొంటున్న టాంకుల ఇంజన్లు మాటి మాటికి చెడిపోవడాన్ని గూర్చి అమెరికన్ సైనిక నిపుణులు పరిశీలన జరుపుకున్నారు.

జరిగిన 2 రోజులలోను 19 టాంకుల ఇంజన్లు బద్దలై పోయినాయని, ఆవిద్యా శాలలో జరిగిన 3 రోజులలోను 19 టాంకుల ఇంజన్లు బద్దలై పోయినాయని, ఆవిద్యా శాలలో ఇంగ్లండ్, పశ్చిమ జర్మనీ, ఫ్రాన్సు దేశాలకు చెందిన సైనికులు పాల్గొంటున్నారు. ఇంగ్లండ్ ఫ్రాన్సు దేశాలకు చెందిన సైనికులు ఉపయోగించే టాంకులు అమెరికన్ టాంకులకంటె మంచివి అని అనుకుంటున్నారు.

యూరప్ రక్షణసమస్య

జర్మన్ సోషలిస్టులవైఖరి

స్టుట్‌గార్ట్, సెప్టెంబరు 17 "పశ్చిమ రాజ్యాలు తమ భవిష్యత్తును జర్మనీ భవిష్యత్తుతో, విడదీయ వీలులేనట్లు ముడిపెట్టుకొనే పక్షంలో పశ్చిమ జర్మన్ సోషలిస్టు పార్టీ యూరపు రక్షణలో జర్మనీ పాల్గొనటానికి అంగీకరిస్తుంది. జర్మనీని పశ్చిమ రాజ్యాలతో సమాన భాగస్వామిగా చేయకుండానే దానిచేత ఆయుధాలను పట్టించటానికి జరిగే ప్రయత్నాలను పోషలిస్టుపార్టీ ప్రతిఘటిస్తుంది." అని పశ్చిమ జర్మన్ సోషలిస్టుపార్టీ నాయకుడు కర్ట్ షుమాకర్ నేడు పార్టీ కార్యవర్గ సమావేశంలో ప్రసంగిస్తూ హెచ్చరించాడు.

'విభక్త ఐర్లెండు పశ్చిమ యూరప్ భద్రతకు భంగంకలిగిస్తుంది'

'ఐర్' ప్రధాని కాస్టెల్లో హెచ్చరిక

కోపెన్‌హేగన్ (ఎయిర్), సెప్టెంబరు 17: యూరప్ పరిరక్షణ విధిజన భద్రతకు పర్వతాలంగను కలిగించును. విధిజనము అంతిమము చేసినయెడల పశ్చిమ ఐరోపాకు బలము చేకూరును" అని ఐరిష్ రిపబ్లిక్ ప్రధాని జాన్ కాస్టెల్లో నేడిచ్చట ప్రకటించెను. కమ్యూనిజము నెదుర్కొనుటలో పశ్చిమ ఐరోపాకు బలపరుపవలసినవి వాంఛించు దేశముల జాబితాలో ఐరిష్ ప్రజలు పాలుగొనుటకు కలిగియున్నారని కాస్టెల్లో గారు చెప్పుచు ఐర్లెండు రెండుభాగములుగా నుండునంతవరకు ఈ పాలుగొనుట కార్యరూపము దాల్చుపట్లు ఐరిష్‌ప్రజలు చేయజాలరనిని అధిక సంఖ్యాకులగు ఐరిష్ ప్రజలు మతిముఖంపెన్యాయమైన మతము బలవంతించుచున్న ఉత్తర ఐర్లెండు పోదారీ పోవరుల రక్షణకు పరిసమాప్తం కావలసియున్నదని కాస్టెల్లో గారు తెలిపెను.

అరబ్ రాజ్యాలతో మైత్రికి భంగంరాని పద్ధతినయూదురాజ్యంఇజ్రేల్‌కు భారతప్రభుత్వ పరిగణన: ఢిల్లీప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 17: ఇజ్రేల్ ప్రభుత్వాన్ని పరిగణించుటకు ఇండియాప్రభుత్వం నిశ్చయించినట్లు విదేశాంగ శాఖవారు నేటి సాయంకాలం ప్రకటించారు. రాయబార సంబంధాల ఏర్పాటును గురించి ఇంకానిర్ణయం జరుగలేదు.

ఇజ్రేల్ రాజ్యం సుస్థిరంగా ఏర్పడిందని తోచినందున ఇండియాప్రభుత్వం ఈనిర్ణయం చేసింది ఇజ్రేల్ పరిగణన గురించి ఆలోచన జరుగుతున్నదని భారత ప్రధాని పలుమార్లు ప్రకటించి ఉన్నాడు

ఒర్క్, బెరాక్ ముస్లిము దేశాలతో సహా 40 దేశాలకు పైగా ఇజ్రేల్‌ను ఇదివరకే గుర్తించిఉన్నవి రెండేళ్ల క్రితం ఏర్పడిన వెంటనే ఇజ్రేల్ ఐక్యరాజ్య సమితి సభ్యత్వం పొందించింది

ఇంతకాలం ఇండియా ఇజ్రేల్‌ను పరిగణించక పోవడానికి కారణం అరబ్బు రాజ్యాలకు ఆమోదం కాకపోవడమే. ఇండియా ఇజ్రేల్‌లు ఐక్యరాజ్య సమితిలో కలిసి పని చేస్తున్నప్పుడు ఇండియా ఇజ్రేల్‌ను గుర్తించకుండా ఉండడం భావ్యంకాదు.

అరబ్బు శరణార్థుల పట్ల ఇజ్రేల్ వైఖరి తేలేవరకు దాని పరిగణన వాయిదా వేయమని ఈజిప్టు ఇటీవల ఇండియాను కోరింది. ఇజ్రేల్‌ను పరిగణించుటకు గల కారణాలను వివరిస్తూ ఈజిప్టుకు ఇండియా సమాధానమిచ్చింది.

ఇందువల్ల ఇండియాకు అరబ్బురాజ్యాల పట్లగల స్నేహాభావానికి విఘ్నం ఉండదు కొరియా సమస్యపైనా, చైనా పరిగణనపట్లా ఇండియా ఈజిప్టులు ఏకీభవించలేదు. అందువల్ల ఆ దేశాల మైత్రికి విఘాతం కలగలేదు.

అరబ్బు శరణార్థులకు న్యాయం జరగడానికై ఇండియా పూర్తి కృషి చేస్తుంది. ఇండియా ఇజ్రేల్‌ను పరిగణించిన మాత్రాన తెరువలేం ప్రతిపత్తి గురించి, ఇజ్రేల్ పరిహద్దులను గురించి ఇండియా ఇజ్రేల్‌తో భేదించక పోవలసిందేలేదు. ఈ సమస్యలను ఇండియా నిష్పాక్షికంగా విచారించి అరబ్బుల కోరికలను గురించి శ్రద్ధగా విచారించ గలదు.

ఇజ్రేల్‌ను ఇండియా పరిగణించినందుకు ఇజ్రేల్ విదేశాంగశాఖ సంతృప్తి ప్రకటించింది.

పాల్గొనే హక్కుకాలం వాటికి లభించకుండా పోయిందని యీ నిపుణులు పేర్కొంటున్నారు.

ఇంగులో ఏదన్నా విస్ఫోటనకు మూలం ఉన్న దేమో అనుమానం వున్నా, ముఖ్యంగా వీటిని అతి వేగంగా తోలటంవల్ల, పరిగాకాపాడక పోవుటవల్లా, ఇంజన్లు యీవిధంగా చెడిపోవడం జరుగుతున్నదని ఇంజనీర్లు భావిస్తున్నారు

భద్రతామండలిలో కమ్యూనిస్టుచైనాకు స్థానం సమస్య

చైనా విదేశాంగమంత్రి పునరభ్యర్థన

లండన్, సెప్టెంబరు 17: భద్రతామండలిలో స్థానం ఇవ్వమని మరొకసారి అభ్యర్థిస్తూ చైనా కమ్యూనిస్టు చైనా విదేశాంగమంత్రి చౌఎన్‌లాయ్, భద్రతామండలి వర్తమాన అధ్యక్షుడైన సర్ గ్లాడ్విన్ జెబ్‌కు, ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి ట్రిగ్వీలీకి తంతులు పంపాడు

అమెరికా నిరూపాలు చైనా సరిహద్దులపై చేసిన దాడి విషయమై సెప్టెంబరు 10న తాను చేసిన హెచ్చరికపై అమెరికాచర్య జరగకుండా కుతంత్రాలు పన్నడం ఐక్యరాజ్య నియమ విరుద్ధమని ఆయన అన్నాడు.

కొరియాపై అమెరికా సాయుధ దురాక్రమణ జరిగించిందని చైనా చేసిన ఆరోపణపై భద్రతామండలిలో జరిగే చర్చలో ఆరోపణ చేసినటువంటిన్నీ చైనాప్రజా యుద్ధార్థ ప్రతినిధి అయినటు వంటిన్నీ కమ్యూనిస్టుచైనాయొక్క ప్రతినిధులు పాల్గొనడానికి పూర్తి అధికారం ఉన్నదని చౌఎన్‌లాయ్ అన్నాడు ఆరోపణలు విచారించడానికి, దానిపై జరిగే విచారణలో పాల్గొనడానికి గాను కమ్యూనిస్టు చైనా ప్రతినిధులకు ప్రవేశ మివ్వాలని ఈయన పట్టుదలగా కోరాడు. ఈ చర్చలో కమ్యూనిస్టు చైనా ప్రతినిధులు పాల్గొనకుండా భద్రతామండలి ఎట్టి నిర్ణయాలు చేసినా అవి అక్రమమనూ, వాటికి బలం ఉండదనీ ఆయన హెచ్చరించాడు.

చౌఎన్‌లాయ్ ట్రిగ్వీలీకి తంతిఇస్తూ ఈ వారంలో ప్రారంభం కానున్న సర్వ ప్రతినిధి సభనుండి జాతీయ చైనా ప్రతినిధిని తొలగించి కమ్యూనిస్టు చైనా ప్రతినిధులకు స్థానం ఇవ్వమన్నాడు జాతీయ చైనాప్రతినిధితో చైనాను సంబంధించిన సర్వ ప్రతినిధి సభనే నిర్ణయాలు అక్రమమైనవి, చెల్లనివి అని ఆయన తెలిపాడు.

మాల్టా నూతన ప్రభుత్వము

మాల్టా, సెప్టెంబరు 17: మాల్టా ప్రధాన మంత్రి పాలిపోఫా నేటిఉదయము రాజీనామా విచ్చుటచేత నూతనప్రభుత్వ ఏర్పాటు కలసివచ్చినదిగా ఇటలీకి అనుకూలమగు డక్షిణ పక్ష జాతీయ పార్టీనాయకుడగు డా॥ఎన్రికోగారిని మాల్టా గవర్నరగు సర్ గెరాల్డు కాసీ కోరియున్నాడు

న్యాయస్థానాలపట్ల బొంబాయి ప్రభుత్వ గౌరవభావం

మద్యనిషేధం కేసులో అప్పీలు చేయరాదని నిర్ణయము

బొంబాయి సెప్టెంబర్ 17. పరీక్షార్థము తీసికొనివచ్చిన మద్య పానిషేధకేసులో బొంబాయి హైకోర్టువారు కొనంగిన తీర్పుపై సుప్రీమ్‌కోర్టుకు అప్పీలు చేయకుండుటకు బొంబాయి ప్రభుత్వమువారు నేడు ప్రత్యేక సభలో నిర్ణయించిరని తెలియుచున్నది. ప్రభుత్వమువారి మద్యనిషేధ విధానమును గూర్చియు, ముఖ్యముగా ఈ విధానమును సైనికులకు వర్తింపజేయుటనుగూర్చియు మంత్రివర్గమువారు చర్చించిరని తెలియుచున్నది. న్యాయస్థానముల యెడ ఆ మాకు అత్యంత మైన గౌరవమున్నదు వారి ఉత్తరువుల నన్నిటిని "మేము పాలించెదము." అని ముఖ్యమంత్రి శ్రీ బి. జి. ఖేర్ గారు చెప్పిరి. సభవారు హర్షాతిశయధ్వనులను గూర్చియు, అధికముగా ఆహ్వానము పండించుటకుగాను నేడు వసతులను అభివృద్ధి చేయుటనుగూర్చియు గూడ మంత్రివర్గమువారు చర్చించిరని తెలియుచున్నది

"శ

మతవైషమ్యం ఏస్వరూపంలో తలఎత్తినా దాన్ని ప్రతిఘటిం చడంప్రతికాంగ్రెస్‌వాదివిధ్యుక్తధర్మం

ఇండియా పాకిస్థాన్ల సామరస్యప్రాధాన్యం: ఢిల్లీ ఒప్పందానికి అధిష్ఠాన వర్గామోదం

కాందిశీక ఆస్తి సమస్యను శీఘ్రమే పరిష్కరించాలి'

గాంధీనగరు, సెప్టెంబరు 18 : నేటి ఉదయం 8 గంటలకు కాంగ్రెసు కార్యవర్గంవారు తిరిగి సమావేశమై 11 గంటలదాకా చర్చించి, ఢిల్లీలో ఏప్రిలు 8 న జరిగిన ఒప్పందాన్ని ఆమోదిస్తూ ఒక తీర్మానమూ, కాందిశీకుల ఆస్తి సమస్యను గురించి మరొక తీర్మానమూ చేశారు.

మత సామరస్య సమస్య

"మత సమస్య-ఇండియా పాకిస్తానులు" అన్న మొదటి తీర్మానం ఈ విధంగా ఉన్నది:

"జయపూరు కాంగ్రెసు మహాసభ మత తత్వం వల్ల కలిగే ప్రమాదాన్ని గురించి చేశాన్ని హెచ్చరించి, అదివరకే ఎంతో అనర్థం చేశూర్చినటువంటిన్నీ, కష్టపడి సాధించిన స్వాతంత్ర్యానికి ముప్పు తెచ్చిపెట్టినటువంటిన్నీ మంతత్వాన్నీ, కాళాతత్వాన్నీ ప్రజలు తుదముటింపాలని ఆకాంక్షించింది జాతి విద్రోహకర సంఘ ప్రతీపక్షస్థులు తమ విజృంభణను పాగించి ఇండియా యొక్క అభివృద్ధికి విరోధం కలిగించినవి

దేశవిభజనవల్ల దేశంలోని రాజకీయ, ఆర్థిక జీవనపద్ధతి దెబ్బతిన్నది. ఉద్రేకాలు రెచ్చిపోయి ఎన్నో క్లిష్ట సమస్యలు దయించి ఇండియా పాకిస్తానుల మధ్య ఉద్రిక్తతద్వేషాలు ఏర్పడటకు దారి తీసినవి. ఓరిమి, సహనం, సమానం, దీక్షుగలిగి ఇండియా రాజ్యాంగరచనలు గమనించుతూ పూనికగాని ఈ సమస్యలు తృప్తికరంగా పరిశ్రమం కావాలవు. ఇండియా పాకిస్తానులు 1950 జనవరియన్నూ శాంతియుతి సహకారంపై ఉత్తర జారీ ఉన్నది. కనుక, ఉభయ దేశాలు పట్టయిలేకపోతగాదాలు పాయుధ సంఘర్షణరూపాకారం శాంతియుతంగా పరిష్కారం తెలియజేశాక్షి ఒప్పందం జరగాలని పాకిస్తానుతంగా శాంతి ఇండియా ప్రభుత్వం చేసిన సాత్మ్యం తేశ కాంగ్రెసువారు అభినందించి ఆమోదించినట్లు

కలి చెప్పవచ్చునూ చేశారే గాక, ఇంకా అనేక మెకార్థర్ లేఖలేత, 1950 ఏప్రిలు తేదీ ఇంకా ఉన్నవి వ్యవహారాల మధ్య జరిగిన ఒప్పం

"1948 డిశంబరు కాంగ్రెసువారు ఆమోదిస్తున్నారు యానిర్ణయం ద్వారా అతిక్లిష్టమైన సమస్యను ఉత్తర తీర్చుతింగా, విజయవంతంగా పరిష్కరించుటకు పనికి మార్గం ఏర్పడిపోయేకాక ఇది అబద్ధం కాకు ఆదారాలకూ, నియమాలకూ అనుగుణంగా పట్టుబడిన కూడా ఉన్నది అట్టి సమస్యలను 1949 లో ఢిల్లీలో పరిష్కరిస్తే శాశ్వత ఫలితములు కలుగుతవి

చేయటం ఇండియా పాకిస్థానులమధ్య ఇప్పటికే సమస్యలున్నాయి, ముందు సమస్యలు కలిగినా వాటిని రాజకీయ సమస్యలుగా మార్చకూడదు భారతదేశం. ఎట్టి పరిస్థితులలోనూ కూడా మతతత్వం గాని మతాన్ని దుర్వినియోగపరచి అంతరంగిక సమస్యలను బహిరంగపరచడం గాని సహించరాదు. ప్రతిక్రియార్థమై మనము మన విధానాలను విసర్జించలేము మనము మన అల్పసంఖ్యాకులను, పూర్తి న్యాయంతో చూడడమేకాక, అలా చూస్తున్నట్టు వారికి విశ్వాసం కలిగించాలి కనుక కాంగ్రెసువారు, రాజ్యాంగంలో ఉద్ఘాటించబడిన విధంగా, ఇండియా ప్రజాస్వామికంగా ఉండి, అన్ని మతాలకూ సమానాదరం చూపుతూ, ఏమతానికీగాని మతాలకలంబులకు గాని పక్షపాతం చూపకపోవడం ఈ దేశంయొక్క మూలవిధానమని ప్రకటిస్తున్నారు. దేశంలోని అన్ని మతాలవారికీ ఒకే విధమైన హక్కులూ, అవకాశాలూ ఉండాలి పండితాన్ని ప్రచారంచేసి, ఆచరించి, అన్నిరకాల మతతత్వాలనూ, కాళాతత్వాన్నీ ప్రతిఘటించడం ప్రతిజ్ఞ కాంగ్రెసువాది ప్రధానకర్తవ్యమై యున్నది."

శరణార్థుల తీర్మానం

తూర్పు, పశ్చిమ పాకిస్తానులనుండివచ్చిన శరణార్థుల సమస్యకు ఇండియాప్రభుత్వమూ, అనేక రాష్ట్రప్రభుత్వాలూ అత్యంత ప్రాముఖ్యంఇచ్చి, ఈ సమస్యను పరిష్కరించడానికి యాచిస్తున్నట్లు భారతప్రభుత్వమూ కాంగ్రెసువారు గుర్తిస్తున్నారు శరణార్థులలో అనేకమందికి పునరావాసం కలిగించబడి ఉన్నది. అయినప్పటికీ ఇంకా అధికసంఖ్యాకులు పనాయంలేక అల్లాడుతున్నారు తగిన అదుపులో లేని కారణాల ఫలితంగానూ ఎంతో బాధలకు గురిఅయిన ఈ శరణార్థులందరికీ పునరావాసం కలిగించి జీవనోపాధులు కలిగించుట ప్రభుత్వమువారి ధర్మము, కర్తవ్యమూ అయిఉన్నది.

కాందిశీక ఆస్తిసమస్య పరిష్కారంలో జాప్యంజరగడం వలన అనేకమందికి బాధా, నిరాశాజనిం మత్తున్నది. ఈ సమస్యను సాధ్యమైనంతత్వరగా పరిష్కరించడం అవసరం త్వరలో ఇండియా పాకిస్తానులమధ్య ఈ సమస్య తెగనిపక్షంలో దీని పరిష్కారానికి గాను ఒక విచారణసంఘాన్ని నియమించి అందులో ఇండియా పాకిస్తానలకు చెందిన ఉన్నత న్యాయస్థానాలను నియోగించాలని కాంగ్రెసువారు అభిప్రాయపడుతున్నారు.

కృపలానీ ఆగమనం

గాంధీనగరు, సెప్టెంబరు 18 కాంగ్రెసు మాజీ అధ్యక్షుడు ఆచార్య కృపలానీ, నిర్ణయ నిర్ణయసభలోనూ, కాంగ్రెసు మహాసభలోనూ పాల్గొనడానికి నేటి ఉదయం ఇక్కడికి వచ్చాడు

ఖాదీ, గ్రామోద్యోగ ప్రదర్శనం

భారత ఆహార వ్యవసాయశాఖామంత్రి కే. ఎం. మున్షీ కార్యాలయంగా నేటి ఉదయం గాంధీనగరులోని "ఖాదీ, గ్రామోద్యోగ ప్రదర్శనం" సందర్శించాడు ప్రదర్శనం ఏర్పాటు పర్యవేక్షించిన జి ఎ దేశ్పాండే ఆయనను ప్రదర్శనం చుట్టూ తిప్పాడు. ప్రదర్శనాన్ని మున్షీ గంటసేపు తిలకించాడు. ఆహార, నీటిపారుదల ప్రదర్శనాలు ఆయనను బాగా ఆకర్షించినవి ఆయన రేపు మళ్లీ ప్రదర్శనం తిలకించ నున్నాడు.

ఈసారి చర్చల్లో ఆసియాకే ప్రధాన స్థానం

1-వ పేజీ తరువాయి

లగసూడా రష్యా తమవైపు తిప్పటానికి గలుగుతుందేమోనని కాందిశీకులు అంటున్నారు కమ్యూనిస్టుచైనా ప్రాతినిధ్య సమస్యపై సమితిలో పెద్ద తర్జన భర్జనలు జరుగుతాయి అయినా, ప్రాతినిధ్య నిర్ణయానికి విశ్వరాజ్య సమితి ఒప్పుకోదని, కనీసం, అమెరికా కాంగ్రెస్ ఎన్నికలు ముగిసేటంత వరకైనా యీ సమస్యను వాయిదా వేస్తుందని అభిజ్ఞులు అనుకొంటున్నారు. అయితే కమ్యూనిస్టుచైనా సమస్యను పక్కకు తీసుకొని, రష్యా, మళ్లీ విశ్వరాజ్యసమితిలోనికి,—బహుశా కాస్త తంగా—నిష్క్రమిస్తుందా? అని కొందరు అనుమానపడుతున్నారు. భద్రతామండలిని, తదితర ఉపసంస్థలను కి కెలలపాటుగా బహిష్కరించి, క్రితం నెలే రష్యా తిరిగి భద్రతామండలికి వచ్చింది

కొరియా సమస్య

క్రిందటి యేడు, ఇటలీ బలసల భవిష్యత్తు సమస్యపై, ఎంతటి ప్రధాన భూమిక నిర్వహించిందో, యీసారి కొరియా సమస్యపై కూడా ఇండియా అంతటి ప్రధాన భూమిక జయప్రదంగా నిర్వహిస్తుందని, సమితి ప్రతినిధులలో చాలా మంది అనుకొంటున్నారు.

సమితి ఎజెండా

